https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

12, ఏప్రిల్,2026

సంపుటి : 03

సంచిక : 184

పేజీలు : 10

వెల : 5.00



## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు


- విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం
- అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ
- కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన

2లో

## చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

- జలమార్గాలను బ్లాక్ చేయడం తప్ప.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని
- ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండ కూ డదని చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు
- మరోమారు హెచ్చరించిన ట్రంప్

2లో




## ప్రాతిపదికన జరిగితే దక్షిణాదికి అన్యాయం..

**పూలే జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి**



రవీంద్రభారతి, ఏప్రిల్ 11(తరంగాలు ప్రతినిధి): కేంద్రప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజనను కేవలం జనాభా లెక్కల ప్రకారం కాకుండా, కులాల వారీగా, సామాజిక న్యాయం జరిగేలా చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజిస్తే దక్షినాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్నారు. రవీంద్రభారతిలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాలు సామాజిక మార్పు కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని, వాటిని బలహీనపరిచేందుకు కేంద్రం ఆయా రాష్ట్రాల వాటాలో కోత విధిస్తోందని విమర్శించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపంలో కేంద్రానికి రూ.1 వెళ్తే.. 37 పైసలు మాత్రమే తిరగొస్తున్నాయని తెలిపారు. ఈ వివక్షపై సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించామన్నారు. దేశంలో బ్రిటీష్ పాలన తర్వాత కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణేనని తెలిపారు. అసెంబ్లీ ఆమోదించి పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించకుండా తొక్కిపెడుతోందని విమర్శించారు.



## ఎప్పుడు ఎన్నికలొచ్చినా..అవి కెసిఆర్ ఎన్నికలే

- కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు
- అనేక హామీలతో డబ్బా కొటట్ఇన రేవంత్
- నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం
- ఇబ్రహింపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్11(తరంగాలు ప్రతినిధి): ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికా రంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగం డి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మీదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## వాటర్ బిల్లు బకాయిల పేరుతో మెసేజ్‌లు

- లింకులు ఓపెన్ చేయవద్దని హెచ్చరిక
- అప్రమత్తంగా ఉండాలన్న కమిషనర్ సజ్జన్నార్



హైదరాబాద్,ఏప్రిల్11 (తరంగాలు ప్రతినిధి): హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు. మీ నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్లు పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు.

## న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

**హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**





విశాఖపట్నం,ఏప్రిల్11 (తరంగాలు ప్రతినిధి):

చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో ఆంధప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు.

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

**సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు**



సిద్ధిపేట,ఏప్రిల్11(తరంగాలు ప్రతినిధి): పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్ధిపేట బిఆం ాఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్ధిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయ ణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతు న్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## పూలే జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి



న్యూఢిల్లీ,ఏప్రిల్11(తరంగాలు ప్రతినిధి): మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమహనీయుడి ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీ మల్లు రవి కూడా నివాళులు అర్పించారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
ఆదివారం, 12 ఏప్రిల్, 2026





## సంపాదకీయం




# ఆత్మరక్షణలో కాంగ్రెస్ !

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ అవినీతి కొట్టుకు పోయింది. వారిని విచారిస్తామన్న కేసులు వెనక్కి పోయాయి. కాళేశ్వరం, కార్ రేసు, ధరణివంటి వన్నీ ఇప్పుడు వెనక్కి పోయాయి. పదేపదే బిఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అయినా బిఆర్ఎస్ నేతల అవినీతి గురించి నిరూపించలేకపోయారు. ఇది యాదృచ్ఛికమా లేక మరేదైనా కారణం ఉందా అన్నది తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రులపై అవినీతి అంశం తెరపైకి వచ్చింది.మంత్రులం దరిపైనా అంతో ఇంతో బురదపడుతూనే ఉంది. ప్రధానంగా మంత్రి పొగులేటిపై విపరీతమైన ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండిస్తున్నా...ప్రజల్లో నమ్మకం కలగడం లేదు. తమపై బురదజల్లుతున్నారని మంత్రులు పొంగులేటి తదితరులు అంటున్నారు. నిప్పులేనిదే పొగరాదు. ప్రభుత్వంలో ఉంటూ అవినీతి గురించి ఆరోపణలు వచ్చినప్పుడు నేరుగా స్పందించాలి. నిజనిర్ధారణ జరగాలి. ముఖ్యంగా నాదర్‌గుల్ భూములపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆయన తనయుడకి భాగం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడి భూములు ప్రభుత్వానివే అయితే చర్యలు తీసుకుని ఉంటే నమ్మకం కలిగేది. కానీ అలా జరగలేదు. ఇవి ప్రభుత్వ భూములే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పి కంపెనీలకు వత్తాసు పలికారే గానీ రైతుల గురించి ఒక్కమాటైనా చెప్పలేదని తాజాగా రైతులు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతలను విమర్శించడం కాదు, రైతులకు ఏం చేస్తదో చెప్పాలని పట్టుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా.. మీరే న్యాయం చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నాదర్‌గుల్ రైతులు కదంతొక్కారు. దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న భూములకు దూరమై భూపోరాటానికి దిగిన రైతు కుటుంబాలు.. శుక్రవారం మరోసారి తమ భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్‌సైన్యంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ నేతలను కడిగిపారేసిన నాదర్‌గుల్ రైతులు ÷ూజకీయాలు చేయడం మానుకొని రైతులకు ఎలా న్యాయం చేస్తారో చెప్పాలని నాదర్‌గుల్ రైతులు కాంగ్రెస్ నేతలకు తెగేసి చెప్పారు. ప్రతిరోజూ రైతులు వంటావార్పుతో పాటు పలు రీతుల్లో నిరసన కొనసాగిస్తుండగా భూపోరాటానికి బీఆర్ఎస్ సహా వామపక్ష పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు వారికి మద్దతు పలికాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం సంఘీభావం తెలుపుదామని భావించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతల ఆదేశానుసారం స్థానిక నాయకులు శుక్రవారం రైతుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చీరాగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డిపై ఆరోపణలు గుప్పించడంతో రైతులు అడ్డుకున్నారు. రెండున్నరేండ్లుగా భూముల్లోకి వెళ్లనివ్వకుండా ప్రైవేట్ కంపెనీలు ఇబ్బందులు పెడుతుంటే ఎందుకు పట్టించుకోలేదని రైతులు నిలదీశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పెద్దల వద్దకు వెళ్తే ఎవరూ న్యాయం చేయలేదని, గోడు వినలేదని ప్రశ్నించారు. రైతులు మాటలతో ఎదురుదాడి చేయడంతో హస్తం నేతలు కంగుతిన్నారు. ఏదో అనుకుంటో ఏదో జరిగిందని వారి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే వెనుదిరిగారు. వాస్తవానికి రైతుల్లో విభేదాలు సృష్టించేందుకే కాంగ్రెస్ నేతలు వచ్చారని పలువురు రైతులు ఆరోపించారు.ఆ కంపెనీలు వేసిన రేకుల కంచెను దాటుకొని, పోలీసులు, బౌన్సర్లను సైతం లెక్క చేయకుండా భూముల్లోకి చొచ్చుకొని వెళ్లారు. ఈ అనూహ్య పరిణామాలతో అక్కడ కొన్ని గంటల పాటు ఉద్రిక్తత నెలకొన్నది. తమకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్‌ను తీసుకొని లోపలికి పోయేందుకు రైతులు ప్రయత్నించగా పోలీసులు మెయిన్ గేటు వద్దే నిలువరించారు. చాలాసేపు వాగ్వాదం చేసిన తర్వాత గేటు తీసి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు తాళ్లు పట్టుకొని గేటుకు అడ్డుగా రక్షణ వలయంగా నిల్చున్నా రైతులు లెక్క చేయలేదు.ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి అంటూ ముందుకు తోసుకుంటూ వెళ్లారు. లోపలి వైపు ప్రైవేట్ సైన్యం గేటును అదిమిపట్టినా రైతులు పట్టువీడకపోవడంతో ఒక్కసారిగా గేటు తెరుచుకుంది. దీంతో పదుల సంఖ్యలో రైతులు లోపలికి వెళ్లి బౌన్సర్లను తరిమికొట్టారు. ఒకేసారి పెద్ద ఎత్తున రైతులు రావడంతో బౌన్సర్లు భయంతో భూముల్లోకి పరుగులు తీశారు. రెండేండ్లుగా తమల్ని తమ భూముల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్న బౌన్సర్లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న రైతులు వారిని ఉరికించారు. ఈ క్రమంలో కొంతమంది బౌన్సర్లు గుంతల్లో పడిపోగా మరికొందరిని రైతులు పట్టుకొని దాడి చేసేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. అయితే ఎవరిపైనా దాడులు చేయొద్దని విశారదన్ మహరాజ్ వచ్చి రైతుల్ని వారించి, బౌన్సర్లను అక్కడినుంచి పంపించారు. ఆ తర్వాత రైతులు భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్ కంపెనీలు ధ్వంసం చేసిన బోర్లను, బావులను పూడ్చిన తీరును విశారదన్ మహరాజ్‌కు చూపించారు. పొలాల కోసం వేసుకున్న పైపులను కూడా ధ్వంసం చేశారని, కాలువలను లేకుండా చేశారని, కరెంటు వైర్లను తగులబెట్టారని రైతులు వాటిని చూపుతూ ఆవేదన చెందారు. చాలాకాలం తర్వాత పొలాల్లోకి వెళ్లినందుకు రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదు. మొన్న వట్టినాగుల పల్లి, ఇవాళ నాదర్‌గుల్ భూముల విషయంలో ప్రభుత్వం తీరుపై అనుమానాలు ఉన్నాయి.

# పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం
అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ
కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన

హైదరాబాద్,ఏప్రిల్11 ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతో పాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగిస్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించకపోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించు కున్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు. సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జా&ఝనాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్వాతంత్యం÷-ర రాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కీర్తించారు.

# ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది


మహిళా బిల్లు ఆమోదంతో రాజకీయ అధికారం
బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ

హైదరాబాద్,ఏప్రిల్11 పార్లమెంట్‌లో నారీ శక్తి వందనం బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 16వ తేదీన ప్రవేశ పెట్టనున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్లుగా ఈ బిల్లు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ బిల్లు అమలైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కుతుందని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు పెట్టారని.. ఈనెల 16, 17, 18 తేదీల్లో సెషన్ జరగనుందని వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. గతంలో చాలామంది ఈ బిల్లు తేవాలని చూశారు.. తప్పు ఎవరి వల్ల అది సాధ్యమవ్వలేదని.. కానీ మోదీ ఈ బిల్లును సుసాధ్యం చేయనున్నారని అన్నారు. చట్టం చేయడమే కాదని.. అమలు చేయడంపైనా కసరత్తు జరుగుతోందని చెప్పారు. పార్టీకలతీతంగా ఈ బిల్లుకు మద్దతు పలకాలని సూచించారు. మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఎంపీ డీకే అరుణ ఆకాంక్షించారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ.. ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తోందని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలు ఉంటే ఆయా ప్రాంతాలు, రాష్ట్రాల్లో వారికి ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. ఆర్థిక, విద్య, ఉపాధి వంటి అన్ని రంగాల్లో తమ మార్క్ చూపిస్తారని వివరించారు. భారత ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తారన్నారు. ఈ బిల్లును అడ్డుకోవాలనే ఆలోచనను మార్చుకోవాలని చెప్పారు. మహిళలకు గౌరవాన్ని పెంచాలని సూచించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి ఎంతో సమయం లేదని.. కానీ మహిళా శక్తికి రాజకీయ శక్తి తోడైతే వికసిత్ భారత్ లక్ష్యానికి సులువుగా చేరుకోవచ్చని వివరించారు. ఈ బిల్లుకు ఆమోదం తెలిపితే క్రెడిట్ బీజేపీకి ఎక్కడ పోతుందోనని ఆలోచించకుండా పార్టీలకతీతంగా మద్దతు తెలపాలని అన్నారు. మహిళలను తక్కువ అంచనా వేస్తున్నారనే అపవాదును దేశానికి తీసుకురావద్దని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలని ఎంపీ డీకే అరుణ కోరారు. ఇది ఒక చట్టం కాదని.. కోట్లాది మంది మహిళల ఆశ, ఆశయమని ఉద్ఘాటించారు. చట్టానికి ఆమోదం తెలిపితే కొత్త శకానికి నాంది పలకనుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి పార్లమెంట్‌లో ప్రస్తుతం ఇద్దరు మహిళలమే ప్రాతినిధ్యం వహిస్తున్నామని వివరించారు. ఈ బిల్లు అమలైతే స్థానాలు పెరుగుతాయని చెప్పుకొచ్చారు. డీ లిమిటేషన్ కూడా పూర్తయితే తెలంగాణ నుంచి 9 మంది మహిళలు పార్లమెంట్‌లో అడుగు పెడతారని తెలిపారు. తెలంగాణలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 180 వరకు పెరుగుతాయని.. అంటే 60 మంది మహిళలు అసెంబ్లీలో ఉంటారని ప్రస్తావించారు .ఎస్సీ, ఎస్టీలకు కూడా మంచి అవకాశాలు రానున్నాయని వివరించారు. ఇది తాత్కాలికం కాదని.. మూడు టర్మ్‌ల వరకు ఈ రిజర్వేషన్లు

# చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

మరోమారు హెచ్చరించిన ట్రంప్

న్యూయార్క్,ఏప్రిల్11 ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న వేళ శనివారం పాకిస్థాన్‌లో రెండు దేశాల మధ్య చర్చలకు దిగారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేరెడ్ కుష్నర్‌లు ఇప్పటికే పాకిస్థాన్ చేరుకున్నారు. ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయన్న దానిపై యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇరాన్‌తో అమెరికా చర్చలు జరపనున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ జలమార్గాలను బ్లాక్ చేయడం తప్ప.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని అన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నది తమ డిమాండ్ అని తేల్చి చెప్పారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని అన్నారు. అత్యుత్తమ ఆయుధాలతో సైన్యం ఇరాన్‌పై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇరాన్ బలగాలు సైనికంగా ఓడిపోయాయని అన్నారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ర్చల ఫలితంతో సంబంధం లేకుండా.. హోర్ముజ్ జలసంధి దానంతట అదే తెరుచుకుంటుందని, త్వరలోనే హోర్ముజ్ జలసంధి తెరుచుకునేలా చేస్తామని అన్నారు. కాగా, ఇరాన్‌తో చర్చల నేపథ్యంలో ట్రంప్ తన సొంత సోషల్ మీడియాప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు. శుక్రవారం పెట్టిన ఓ పోస్టులో.. 'ఇరాన్ యుద్ధం చేసే దానికంటే.. ఫేక్ న్యూస్ మీడియాను, పబ్లిక్ రిలేషన్స్‌ను హ్యాండిల్ చేయటంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది'




# బాలిక హత్యపై చంద్రబాబు సీరియస్

**ఉన్మాదులను వదిలిపెట్టేది లేదని హెచ్చరిక**

అమరావతి,ఏప్రిల్11: కడప జిల్లాలో జరిగిన దారుణ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, బాలికలపై దాడులకు తెగబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి విషయాల్లో నిందితులను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించరాదన్నారు. ఖాజీపేట ప్రాంతంలో బాలికపై జరిగిన అమానుష దాడి, హత్య ఘటనపై సీఎం సీరియస్ అయ్యారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఆడబిడ్డల భద్రత విషయం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.కడప జిల్లా ఖాజీపేటలో రామకీర్తనను(17) వెంకటేశ్ అనే వ్యక్తి దారుణంగా హత్య చేశాడు. కొంత కాలంగా ప్రేమించాలంటూ బాలికను వేధింపులకు గురిచేశాడు వెంకటేష్. అందుకు బాలిక నిరాకరించడంతో కోపంతో ఊగిపోయిన ప్రేమోన్మాది.. శుక్రవారం బాలిక ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో ఆమె ఒంటిరిగా ఉంది. దీంతో తనను ప్రేమించాలని బలవంతం చేశాడు వెంకటేశ్. అందుకు కీర్తన నిరాకరించడంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో బాలిక గొంతు కోశాడు ఉన్మాది. పొలం పనులకు వెళ్లిన తల్లిదండ్రులు తిరిగి వచ్చి చూడగా కూతురు రక్తపుమడుగులో పడి ఉంది. దీంతో హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి



తరలిస్తుండగా మార్గమధ్యలో బాలిక చనిపోయింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే

- మహనీయుడి సేవలు చిరస్మరణీయం
- జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో మంత్రి పొంగులేటి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : ?ఖమ్మం : అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ, అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర కాంతిని నింపిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. శనివారం నగరంలోని శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.?అక్షరమే ఆయుధంగా పోరాటంనాటి సమాజంలో వేళ్లూనుకున్న కుల వివక్షను, అంటరానితనాన్ని ధైర్యంగా ఎదిరించిన ధీశాలి పూలే అని ప్రశంసించారు. "విద్య అనేది కొందరి సొత్తు కాదు.. అది ప్రతి ఒక్కరి హక్కు" అని చాటిచెప్పడమే కాకుండా, తన భార్య సావిత్రిబాయి పూలేను తొలి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది స్త్రీ విద్యకు పునాదులు వేశారని గుర్తుచేశారు. సమాజంలో సమూల మార్పుల కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.?సంక్షేమ పథకాల్లో బీసీలకు అగ్రతాంబూలం
రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే కృతనిశ్చయంతో శాస్త్రీయంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయం కేవలం నినాదంగా కాకుండా, ప్రతి గడపకూ అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి, ఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వ సమాజ నిర్మాణానికి పూలే మార్గమే దారి

- టీఎన్జీవోస్ నాయకులు
- యూనియన్ ఆఫీస్ లో ఘనంగా జయంతి వేడుకలు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా, టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయం, ఖమ్మం నందు వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలే ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే కుల వివక్ష, సామాజిక అసమానతలపై అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని తెలిపారు. సమాజంలో సమానత్వం, విద్యా హక్కు ప్రతి ఒక్కరికీ అందేలా చేసిన కృషి విశిష్టమని అన్నారు. ముఖ్యంగా మహిళా విద్యకు చేసిన సేవలు భారతదేశంలో సామాజిక మార్పుకు పునాది వేశాయని పేర్కొన్నారు. పూలే ఆశయాలను నేటి తరానికి చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,యువత పూలే జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.యూనియన్ కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఒక ఉద్యమం అని, సిద్ధాంతాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, సామాజిక న్యాయం సాధనలో పూలే ఆలోచనలు ఎంతో ఆచరణీయం అని వివరించారు. ప్రస్తుత కాలంలో కూడా కుల వివక్ష, అసమానతలు కొనసాగుతున్న నేపథ్యంలో, పూలే ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన సామాజిక మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ఆర్గనైజర్ సెక్రెటరీ జెడ్.ఎస్. జైపాల్, టీఎన్జీవోస్ యూనియన్ జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, పబ్లిసిటీ సెక్రటరీ యరామల్ల శ్రీనివాస్, నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకర చారి, రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షులు యం.వీరన్న, రూరల్ యూనిట్ అధ్యక్షులు షేక్ సైదులు,టీఎన్జీవోస్ ఈసి మెంబర్, ఎన్.విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, మెడికల్ ఫోరం అధ్యక్షులు సిహెచ్. సైదులు, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజ్ కుమార్, పంచాయతీ సెక్రటరీల ఫోరం అధ్యక్షులు ఫజల్, కార్యదర్శి వినోద్ , టీఎన్జీవోస్ నగర నాయకులు విజయ్, జీ.వెంకటేశ్వర్లు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ చివరి నాటికి సీనియర్ హాస్టల్ భవనాలు బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల భవన నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో తనిఖీ



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : వైరా ఏప్రిల్ చివరి నాటికి సీనియర్ హాస్టల్ భవనాలు బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలని
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం వైరాలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైరా సాంఘీక సంక్షేమ గురుకులంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. పనులు మంచి వేగంతో కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రణాళిక ప్రకారం 4 జూనియర్, 9 సీనియర్ హాస్టల్ బ్లాకులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జూనియర్ హాస్టల్ బ్లాకుల రాఫ్ట్ ఫౌండేషన్ పనులు జరుగుతున్నాయని, సీనియర్ హాస్టల్ బ్లాకు ఫౌండేషన్ పనులు ప్రారంభించి, పాత భవనాలను తొలగించి, ఏప్రిల్ నెలాఖరు నాటికి బేస్మెంట్ స్థాయికి తీసుకొనిరావాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నా యని తెలిపారు. ఈ పాఠశాలల్లో జూనియర్, సీనియర్ హాస్టల్ బ్లాకులు, అకాడమిక్ బ్లాకులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి నివాస గృహాలు కూడా నిర్మించ బడుతున్నాయని అన్నారు. ఈ స్కూళ్లకు సంబంధించిన భూ సంబంధిత సమస్యలన్నీ పరిష్కరించామని, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట ఈడబ్ల్యుఐడిసి ఈఈ బుగ్గయ్య, వైరా మునిసిపల్ కమీషనర్ గురులింగం, తహసిల్దార్ సురేష్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూరులో వాహనాల తనిఖీలు ముమ్మరం

- ఎస్సై పి.సంధ్య



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఎస్సై పి.సంధ్య ఏన్కూరు లో ముమ్మరంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని, జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని, అలాగే 2016లో అర్హత ఉండి మిగిలిపోయిన కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్) కార్మికులు బుధవారం మెరుపు సమ్మెకు దిగారు. ఈ నేపథ్యంలో బుధవారం భారీ సంఖ్యలో కార్మికులు వరంగల్ ఎన్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట ఆందోళనకు వెళ్లారు. అయితే యాజమాన్యం చర్చలకు ముందుకు రాకపోవడంతో కార్మికులు సమ్మెను కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు. సమ్మె ప్రభావంతో కేటీపీఎస్‌లో సుమారు 1800 మంది కార్మికులలో కేవలం 531 మంది మాత్రమే విధులకు హాజరుకావడం గమనార్హం.ఇక కేటీపీఎస్ కేంద్రంలో ఆందోళనలు జరగకుండా యాజమాన్యం నిషేధాజ్ఞలు విధించడంతో, కార్మికులు కేటీపీఎస్ ఆసుపత్రి ఎదుట ఉన్న హెచ్-84 కార్యాలయ ప్రాంగణంలో తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.మరోవైపు ఈ సమ్మెకు ఇతర ప్రాంతాల నుంచి కూడా కార్మికులు భారీగా తరలివస్తున్న నేపథ్యంలో, సమ్మెను నియంత్రించేందుకు పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఏన్కూరు మండలంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ప్రత్యేకంగా ఏన్కూరు పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాలను ఆపి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సమ్మెకు వెళ్లే కార్మికులను గుర్తించి వారిని అడ్డుకుని తిరిగి పంపిస్తున్నారు. దీంతో ఏన్కూరు పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.కార్మికుల డిమాండ్లపై యాజమాన్యం స్పందించి చర్చలు జరిపే వరకు తమ పోరాటం కొనసాగుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

# కూనూర్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బడిబాట



**జఫర్గడ్ ప్రతినిధి,ఏప్రిల్ 11, (తరంగాలు):** మండలంలోని కునూర్ గ్రామంలో ప్రభుత్వ పిలుపు మేరకు కూనూర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పర్వాజ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను విద్యార్థుల తల్లి తండ్రులను తమ సహకారమును అందించాలని మరియు ప్రతి ఉపాధ్యాయుడు కనీసం పది మంది విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం వరకు కొనసాగించాలని నిర్ణయించారు.

# బూత్ లెవెల్ ఏజెంట్లు నియామకం

**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 11,(తరంగాలు** ):మాజీ తెలంగాణా తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ ఘనపూర్ టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ . తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు శనివారం రోజున మండల కేంద్రం లో బిఆర్ యస్ పార్టీ బిఎల్ఎ ల నియామక మండల అబ్జార్వర్ మాజీ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మరపాక రవి మండల పార్టీ ఇంచార్జ్ పసునూరి మహేందర్ రెడ్డి, మండల కార్యదర్శి పెంతల రాజుకుమార్ బిఎల్ఎలు బూత్ ల వారీగా పేర్లు అందించి వారి పేర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎలక్షన్ కమిషన్ చేపట్టేబోయే ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పార్టీ పరంగా నియమించిన బిఎల్ఎ లు యాక్టివ్ గా ఉంటూ అధికారుల నుండి ఎలాంటి తప్పులు చేయకుండా చూసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఉప-సర్పంచ్ కొత్వాల్ కుమార్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఆకారపు యాకయ్య,యూత్ అధ్యక్షులు మారేపల్లి కరుణాకర్, నాయిని నరేష్, మేరుగు రమేష్, మాచర్ల శ్రీను,కలకోట రజినీకాంత్,మహిళా అధ్యక్షులు గోలి కవిత రెడ్డి , రాధికా, జఫరాగడ్ గ్రామ శాఖ అధ్యక్షులు సింగాపురం శ్రీధర్, ఇల్లందుల రాజు, వార్డ్ మెంబెర్ కుక్కల రాజకుమార్,ఎండీ ఆర్డర్స్ , గుడ్డేటి కొమురయ్య, కుమారస్వామి,మహేష్ నాయక్ ,సత్యనారాయణ ,నల్లతీగాల శ్రీకాంత్, పిట్ట నర్సయ్య,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్పిఎస్ రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయండి




**తొర్రూర్ ఏప్రిల్ 11 తరంగాలు**
తొర్రూరు మండల కేంద్రంలోని డిహెచ్పిఎస్ రాష్టం రెండో మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, డిహెచ్పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరకూల ఉపేందర్ పాల్ మాట్లాడుతూ తరతరాలుగా అంచివేత అంటారని తనాన్ని వివాక్షితో దోపిడి పీర్నాలకి కింద నలిగిపోతున్న అడుగు వర్గాలైన అశేష స్వామిక కులాల అభ్యున్నతి లక్ష్యంగా నిర్వహించింది హక్కుల పోరాట సమితి సమాజంలో అంటరానితనం అనే అవమానియా దృశ్రుసారానికి సంఘటితంగా చైతన్యవంతం చేయుటకు ప్రధాన లక్ష్యంతో దళిత సామాజిక దృక్పథంతో డిహెచ్పిఎస్ తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభలు ఏప్రిల్ 17 -18 అబునుష్ ఫంక్షన్ హాల్ వరంగల్ లో జరుగునున్నాయి 76 ఏండ్ల స్వాతంత్రంలో ఇటికి దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారు సమానత్వం సామాజిక న్యాయం అభివృద్ధి కుల నిర్మూలన కాగితాలకు పరిమితమైంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇక బలహీనవర్గాల హక్కుల కోసం అభివృద్ధికి రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లు గత కొన్ని సంవత్సరాలుగా పాలకులు అనుసరిస్తున్న విధానాలు హార్దిక విధానాలు మరియు ప్రైవేటీకరణ విధానాల వలన రోజురోజుకు ప్రభుత్వం రంగా పరిశ్రమల స్థాపనలేక ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు ప్రైవేటుకరించడం మూలంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉపాధి కల్పించిన లేక కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానాలు ప్రవేశ పెట్టడం వల్ల రిజర్వేషన్ల ఉనికి నామమాత్రం మిగులుతున్నారు రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికి చట్టబద్ధంగా కేటాయించవలసిన 20% నిధులను ఏనాడు కేటాయించలేదు కేటాయించిన కొద్దిపాటి నిధులను కూడా దళితుల అభివృద్ధికి ఉపయోగించకుండా ఇతర పథకాలకు ఉపయోగిస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల అభ్యున్నతికి కృషి చేయాలని వారు కోరారు డిహెచ్పిఎస్ మండల నాయకులు గణపురం లక్ష్మణ్, ఎం .చంద్రయ్య, డి .సైదులు, ఈ .నవీను, టీ.సురేందర్, కే.యాకన్న, ఎం.మహేందర్,వై. కృష్ణ, ఈ.రామ్ నరసయ్య డి.వీరన్న తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

జఫర్గడ్ ప్రతినిధి ఏప్రిల్ 11 (తరంగాలు) స్టేషన్ఘన్పూర్ మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య ఆదేశాలతో మండల కేంద్రంలో మండల కన్వినర్ పెంతల రాజకుమార్ ఆధ్వర్యంలోమహాత్మ జ్యోతిరావు పూలె చిత్ర పటానికి పువ్వులతో నివాళు లు అర్పించడం జరిగింది. కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మాజీ జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, బి ఆర్ యస్ పార్టీ ఇంచార్జ్ పసునూరి మహేందర్ రెడ్డి లు హాజరై మాట్లాడుతు మహాత్మ జ్యోతిరావు పూలె దంపతులు సమాజానికి చేసినటువంటి సేవలను ప్రస్తుత తరం స్ఫూర్తి గా తీసుకోనికొని వారి ఆశయాలను కొనసాగించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప-సర్పంచ్ కొత్వాల్ కుమార్, మాజీ మార్కెట్



డైరెక్టర్ ఆకారపు యాకయ్య,యూత్ అధ్యక్షులు మారేపల్లి కరుణాకర్, నాయిని నరేష్, మేరుగు రమేష్, మాచర్ల శ్రీను,కలకోట రజినీకాంత్,మహిళా అధ్యక్షులు గోలి కవిత రెడ్డి , రాధికా, జఫరాగడ్ గ్రామ శాఖ అధ్యక్షులు సింగాపురం శ్రీధర్, ఇల్లందుల రాజు, వార్డ్ మెంబెర్ కుక్కల రాజకుమార్,ఎండీ ఆర్డర్స్ , గుడ్డేటి కొమురయ్య, కుమారస్వామి,మహేష్ నాయక్ ,సత్యనారాయణ ,నల్లతీగాల శ్రీకాంత్, పిట్ట నర్సయ్య,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం దందాపై అధికారుల పంజా

- 450 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత



ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 11, ( తరంగాలు) : ఇల్లందు మండలం రేపల్లెవాడ సమీపం జామాయిల్ తోట లో రెండు వాహనాల్లో తరలించేందుకు సిద్ధంగా ఉన్న 200 క్వింటాల రేషన్ బియ్యాన్ని, అలాగే టేకులపల్లి మండలం లాలూతండా లో లారీలో తరలిస్తున్న 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని, రెండు చోట్ల కలిపి 450 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు జిల్లా పౌరసరపారాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ తనిఖీలలో జిల్లా పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు

## కలెక్టర్ కు దరఖాస్తు చేసినన పూసపల్లి పట్టాదారులు

• పట్టాదారులకు న్యాయం చేయాలని కోరుతున్న ఆదివాసిలు



ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 11, ( తరంగాలు): ఇల్లందు మండలం పూసపల్లి జవహర్ ఖని జేకే 5 ఓపెన్ కాస్ట్ విస్తరణ భాగములో 2023,2026 వరకు నాలుగు దఫాలుగా న వై.సి.ఓ.ఏ క్లబ్ ఇల్లందు సి.ఎస్పి బస్తి గ్రామపంచాయతీ పెసా గ్రామసభ నిర్వహించిన సమావేశంలో ప్రతిసారి నకిలీల కారణంతో నిజమైన పట్టాలు కలిగినటువంటి వారికి నష్టపరిహారం అందే విధంగా లేదని మాకు న్యాయం జరిగేలా చూడాలని ఢిల్లీ ఎస్టి కమిషన్ కు తెలపడం జరిగిందని, అలాగే జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. పూసం లక్ష్మి వైఫ్ ఆఫ్ జోగయ్య సర్వే నెంబర్ 549/25 పరికరాలు ఓపెన్ కాస్ట్ లో పోతుంది. ఈర్ప కోటమ్మ వైఫ్ ఆఫ్ కృష్ణ నెంబర్ 549 /28 పది ఎకరాల భూమిలో రెండు గుంటలు పోతుంది. ధనసరి కళావతి వైఫ్ ఆఫ్ హనుమంతు కంపార్ట్మెంట్ -51 ఎకరం నర పోతుంది. ఈర్ప వీరస్వామి సన్నాఫ్ రామయ్య కంపార్ట్మెంట్ -51 అరెకరం పోతుంది. సనప కృష్ణమూర్తి సన్నాఫ్ లక్ష్మయ్య కంపార్ట్మెంట్ -51 రెండు గుంటలు పోతుంది. బౌండరీస్ కి ఆనుకుని ఉన్న పోడు వ్యవసాయం బ్లాస్టింగ్ కారణంగా విషపూరితమైన పదార్థాల ద్వారా వ్యవసాయ పంటలు పండే పరిస్థితులు లేవు కనుక, నష్టపరిహారం సింగరేణి అందించి న్యాయం చేయాలని పట్టాదారులు కోరారు.

## కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే

• పూలే 199వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 11, ( తరంగాలు):** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్, మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ, ఆనాటి అగ్రకులాలు ఆదిపత్యం తో అహంకారంతో అణగారిన వర్గాలను చులకనగా చేసి, చదువుకుంటే ఎక్కడ విజ్ఞానాన్ని పెంచుకుంటారేమోనని భయం చేత కనీసం పాఠశాలకు కూడా రానీయని దుస్థితి ఏర్పడిందని, బానిసలుగా వెట్టి చాకిరీలుగా మాత్రమే ఉండాలని, అంటరాని వారిగా పరిగణించేవారని, వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని స్త్రీ విద్య కోసం, సామాజిక సమానత్వం కోసం, హక్కుల కోసం పోరాడి న యోధుడు పూలే అనే పేర్కొన్నారు. స్త్రీలకు విద్య ఉంటే ఆ కుటుంబంలో వెలుగు వస్తుందని భావించి తన సతీమణి సావిత్రిబాయి పూలే తో ఒక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అణగారిన వర్గాల కోసం సత్యశోధక సమాజ్ అనే సంస్థను స్థాపించి, గులాం గిరి రైతు గోడు అనే రచనల ద్వారా కులతత్వ నిర్మూలన వ్యవస్థకు కృషి చేశారన్నారు. ఈ రోజులలో వ్యవస్థ కొంత మారినప్పటికీ ఇంకా కుల వివక్ష తగ్గలేదని, పూలే స్ఫూర్తితో బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీలు ఏకం కావలసిన అవసరం ఉందని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ ధరావత్ లాలు నాయక్, ముదిరాజ్ సంఘం మండల నాయకులు శీలం పుల్లయ్య, మైనార్టీ నాయకులు షేక్ అక్బర్,మేకల లక్ష్మీనారాయణ, బాదావత్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొంగర వినిత దశ దిన కార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య




**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 11, ( తరంగాలు):** ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండలం కొత్తపేట గంధంపల్లి గ్రామం కు చెందిన, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు నిమ్మగడ్డ మల్లిఖార్జున్, కుమార్తె కొంగర వినిత గత కోద్ధి రోజుల క్రితం ఆనారోగ్యంతో మరణించగా ఈరోజు మియాపూర్ నందు జరిగిన వారి దశ దిన కార్యక్రమానికి హజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ,కుటుంబ సభ్యలను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, వారి వెంట మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, కొత్తపేట,గంధంపల్లి సర్పంచ్ భుక్యా ప్రవిణ్ నాయక్ తదితరులు పాల్గోన్నారు

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే



• బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ

వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 11,తరంగాలు : అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలలో భాగంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వెంకట రమణ మాట్లాడుతూజ్యోతి రావు పూలే భారతదేశంలోని ప్రముఖ సామాజిక సంస్కర్త, విద్యావేత్త మరియు రచయిత. ఆయన మహారాష్ట్రలో జన్మించారు. సమాజంలో ఉన్న అసమానతలు, కుల వివక్ష, మహిళలపై అన్యాయం వంటి సమస్యలను తొలిగించడానికి కృషి చేశారని అన్నారు. 1873 లో సత్యశోధక సమాజ్ అనే సంస్థను స్థాపించి సమాజంలో సమానత్వాన్ని ప్రచారం చేశారు. బాల్య వివాహాలు, సతి విధువుల పై దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి,మహిళలు మరియు అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు భాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు కందిమల్ల మహేష్, జిల్లా కార్యదర్శి గోకా వెంకట్, దేశాయ్ పేట మండల అధ్యక్షుడు ఇప్ప సుధాకర్ , రాష్ట్ర ఎస్సీ మోర్చ నాయకులు మదాసు రాజు , సీనియర్ నాయకులు సంగని జగదీష్, కోమకుల నాగరాజు , కొంతం సంగీత్ , స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందులో విస్తృతంగా పోలీస్ తనిఖీలు

•సి.ఐ టి. సురేష్



ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 11, ( తరంగాలు): నేరాలు నియంత్రణలో భాగంగా అక్రమ రవాణా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ఇల్లందు సి.ఐ టి. సురేష్ ఆధ్వర్యంలో కరెంట్ ఆఫీస్ కూడలిలో తనిఖీలు నిర్వహించారు. పలు సెంటర్లలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ రాత్రి వేళలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశామని. అలాగే గంజాయి, రేషన్ బియ్యం, గోవులను తరలించడం అనేక అనేక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు వాహనా తనిఖీలు ముమ్మరం చేశామని తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా పట్టణంలో పోలీసు బలగాలు భారీగా మోహరించారు.

## వికలాంగుల ఆపద్బాంధవుడు రేవంతన్న

•ముత్తినేని వీరయ్య వర్మ

నల్గొండ అర్బీ, ఏప్రిల్ 11,తరంగాలు :వికలాంగుల ఆపద్బాంధవుడు రేవంతన్న అని ముత్తినేని వీరయ్య వర్మ అన్నారు. మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ నల్లగొండ ఆధ్వర్యంలో జిల్లాలో దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ హాజరై, మాట్లాడుతూ.. దివ్యాంగుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం జరుగుతుందని అందులో భాగంగా దివ్యాంగులకు పెద్దన్న లాగా పాత్ర పోషిస్తూ దివ్యాంగుల జీవితాలు వెలుగు నింపుతున్న మహనీయుడు మన ముఖ్యమంత్రి రేవంతన్న అని అన్నారు. గత ప్రభుత్వాలు దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే కేవలం లక్ష రూపాయలు ఇచ్చేవారు ఈ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం దివ్యాంగులు దివ్యాంగులను వివాహం చేసుకున్నా కానీ 2 లక్షల రూపాయల ప్రోత్సాహం అనేది ఇవ్వడం గొప్ప నిర్ణయమని ఈ ప్రజా ప్రభుత్వంలో దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లను, ఉన్నత విద్యలో ఐదు శాతం రిజర్వేషన్లు ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం జీవోలను కూడా తీసుకురావడం జరిగిందని దివ్యాంగుల పెన్షన్ పెంపు కోసం కూడా తీవ్రమైనటువంటి కృషి జరుగుతుందని ఈ ప్రజా ప్రభుత్వంలో దివ్యంగా సోదరులకు భవిష్యత్తులో మరిన్ని ఉచిత ఉపకరణాలను ఇవ్వడానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నల్గొండ జిల్లాలో దివ్యాంగ సోదరులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా 112 రెట్రో ఫిట్టర్ మోటర్ వెహికల్స్ ని మంజూరు చేయడం జరిగింది గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రజా ప్రభుత్వంలో ఒక సంవత్సరంలోనే దివ్యాంగులకు పెద్ద ఎత్తున ఈ కార్ట్ బండ్లు, లాప్టాప్స్, 5జి మొబైల్స్ వీల్ చైర్స్, వివిధ రాకలైన ఉచిత పరికరాలు మంజూరు చేయడం జరిగిందని దివ్యాంగుల జీవనోపాదులను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం అవకాశాలు మెరుగుపరచడం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కెవి కృష్ణవేణి,వార్డెన్ వెంకటరెడ్డి,సీనియర్ అసిస్టెంట్ బాలయ్య, ఆఫీస్ సిబ్బంది నవీన్, సునీల్, కొత్త వెంకన్న దివ్యాంగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

•జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



నల్గొండ అర్బీ, ఏప్రిల్ 11, తరంగాలు :ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ పట్టణం క్లాక్ టవర్ సెంటర్లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవం సందర్భంగా డ్రగ్స్ కంట్రోల్ రెగ్యులేటరీ స్ట్రేన్తేనింగ్ డే జిల్లా డ్రగ్స్ కంట్రోల్ పరిపాలన విభాగం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో మరియు పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాల నిర్మూలన అవగాహన ర్యాలీని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూడ్రగ్స్ వినియోగం సమాజానికి పెద్ద ముప్పుగా మారుతోందని, ముఖ్యంగా యువతను దారి తప్పించే ప్రమాదం ఉందని అన్నారు. మత్తు పదార్థాల నివారణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 300 మందికి పైగా విద్యార్థులు, డ్రగ్ లైసెన్స్ హోల్డర్లు పాల్గొని మత్తు మందుల వినియోగం, నకిలీ మందుల నియంత్రణ, ఆంటీబయాటిక్ నిరోధకత వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. మందుల కొనుగోలు సమయంలో క్యూఆర్ కోడ్ వెరిఫికేషన్ వంటి సాంకేతిక పద్ధతులను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం పూర్తిగా నిషేధమని, ఫార్మసీలు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని పేర్కొంటూ, ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని తెలిపారు. ఈ ర్యాలీలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఏ ఎస్ పి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ నేత నరసింహ రావు. విద్యార్థులు, అధికారులు, పాల్గొన్నారు.

## కీర్తి సురేందర్ ను సన్మానించిన కేసముద్రం వాసులు

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్. 11, తరంగాలు:మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమితున కీర్తి సురేందర్ ని కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ కు చెందిన మేరు కులస్థులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కీర్తి సుధాకర్,కీర్తి ప్రభాకర్,కీర్తి సాంబాయ్య,కీర్తి కోటేశ్వర్,కీర్తి శ్రీనివాస్,కీర్తి రమేష్,కీర్తి నరేందర్,బొల్లికొండ సూర్రయ్య,వెన్ను శ్రీరాములు,కీర్తి దిలీప్, పొడిశెట్టి వంశీ,కీర్తి వేణు,కీర్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
ఆదివారం, 12 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ప్రజల ఆరోగ్య రక్షణకు ఔషధ నియంత్రణ కీలకం



- మత్తు ఔషధాల దుర్వినియోగంపై చైతన్య ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్
- చాహత్ బాజ్‌పాయి

**హనుమకొండ ప్రతినిధి , ఏప్రిల్ 11,తరంగాలు :** ప్రజల ఆరోగ్య రక్షణకు ఔషధ నియంత్రణ కీలకమని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, శనివారం హనుమకొండ కలెక్టరేట్లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఔషధ నియంత్రణ అవగాహన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా ఔషధ పరిశీలకుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి హాజరయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య, ఈగల్ బృందం పరిశీలకుడు రవీందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో ఔషధ విక్రేతలు, ఔషధ నిపుణులు పాల్గొని ప్రజల్లో ఔషధాల వినియోగంపై చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ శరీరం నిర్వీర్యం కాకుండా ఉండాలంటే మోతాదు ప్రకారం, డాక్టర్ సూచనల ప్రకారం మాత్రమే ఔషధాలు వాడాలని అన్నారు. సరైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయోటిక్స్ వాడకూడదని, దీనివల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ఏర్పడి భవిష్యత్తులో మందులు పనిచేయని స్థితి వస్తుందని నకిలీ మందుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మందుల నాణ్యతను తనిఖీ చేయడానికి ప్యాకింగ్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ లను స్కాన్ చేయాలని సూచించారు. ఏదైనా ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నంబర్: 1800-599-6969 కు సమాచారం ఇవ్వాలని కోరారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వీటి సరఫరా విక్రయాలపై సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు.అనంతరం కలెక్టరేట్లో నిర్వహించిన అవగాహన సదస్సులో వక్తలు మాట్లాడుతూ అలవాటు కలిగించే ఔషధాల దుర్వినియోగం,
షెడ్యూల్ హెచ్ మరియు హెచ్ 1 ఔషధాల నియంత్రణ, క్యూ ఆర్ కోడ్ ద్వారా ఔషధాల ధృవీకరణ, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ నివారణ, లైసెన్స్ ధృవీకరణ వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు.

తెలంగాణ ఈగల్ బృందం ప్రతినిధులు మత్తు పదార్థాల దుర్వినియోగం మరియు ఇతర దురాలవాట్లపై ప్రజలకు చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఔషధాల సరైన వినియోగం, నిబంధనల పాటింపు మరియు ఆరోగ్య పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాపు యజమానులు, ఫార్మసిస్టులు మరియు నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్.11,తరంగాలు**:కేసముద్రం మున్సిపాలిటీలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారి కి పూలమాలవేసి వారి ఆశయాలను సాధించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, అల్లం నాగేశ్వరరావు, అంబటి మహేందర్ రెడ్డి, దస్రు నాయక్, రావుల మురళి, నీలం దుర్గేష్, బానోత్ వెంకన్న, వల్లందాస్ ఉమా రవి, కనుకుల సుభద్ర రాంబాబు, బానోత్ విజయ బద్రు నాయక్, తరాల వీరేష్ యాదవ్,వెంకటేష్, ఎలేందర్,తదితరులు పాల్గొన్నారు

## మత్స్యరైతులకు ముగిసిన శిక్షణ




**పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 11 (తరంగాలు) :** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్, వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు, మత్స్య రైతులకు జరుగుతున్న "బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు" అను అంశంపై 3రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణకార్యక్రమం 3వ రోజు శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, జగిత్యాల, వనపర్తి, కరీంనగర్, సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు హాజరైనారు. శనివారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెంచరీన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫిషరీస్ హెడ్ డాక్టర్ జి. విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ..బయో ఫ్లాక్ విధానమనే ఈ అధునాతన చేపల సాగు విధానం ద్వారా మన తెలంగాణ మత్స్య రైతులు మరింత లాభాలు ఆర్జించగలరని తెలిపారు. నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫామ్ ను గూర్చి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు. డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ సీనియర్ మత్స్య శాస్త్రవేత్త, అధిపతి మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ..బయోఫ్లాక్ చేపల సాగు విధానంలో ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయాన్ని మన తెలంగాణ మత్స్య రైతులు ఆచరణలో పెట్టి మంచి లాభాలని పొందాలని కోరారు. కుమారి బానోతు దివ్య, యంగ్ ప్రొఫెషనల్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు మాట్లాడుతూ..బయోఫ్లాక్ సిస్టంలో సాధారణంగా వచ్చే వ్యాధులను గురించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ పథకాల గురించి మత్స్య రైతులకు వివరించారు. ఖమ్మం జిల్లాలోని చేగుమ్మలో క్షేత్రస్థాయిలో ఉన్న బయో ఫ్లాక్ యూనిట్ ను, ఖమ్మం జిల్లా, మంగళగూడెంలో గల రిషిక్ రీ సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టం (ఆర్ఏఎస్) ను మత్స్య రైతులు క్షేత్రస్థాయిలో సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ..బయో ఫ్లాక్ చేపల సాగు విధానంలో పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి మత్స్య రైతులకు, మత్స్యకారులకు వివరించారు. చివరిగా ప్రశంస పత్రాలను తెలంగాణ మత్స్య రైతులకు, మత్స్యకారులకు అందజేశారు. కార్యక్రమంలో మత్స్య శాస్త్రవేత్త బానోతు రవీందర్, కుమారి బానోతు దివ్య, డాక్టర్ కె. అరుణ్ కుమార్, సిగ నాగరాజు (యంగ్ ప్రొఫెషనల్స్) మొదలగువారు పాల్గొన్నారు.

## అంకూర్ భాను మొక్కజొన్న ప్రదర్శన క్షేత్రం




**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,ఏప్రిల్.11,తరంగాలు**:శనివారం కల్వల గ్రామంలో దొనికిని వీరస్వామి అనే రైతు భాను అనే విత్తనం వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి గండి శ్రీనివాస్ మాట్లాడుతూ అంకుర్ కంపెనీలో భాను అనే రకం మేలైన విత్తనమని రైతులు వేసుకోవడం వల్ల అధిక దిగుబడి వస్తుందని కంకి సైజు బాగుంటుందని గింజలు ఉంటాయని మరియు అంకుర్ కంపెనీలో భాస్కరు ఆదిత్యని రకము కలగని అవి కూడా అధిక దిగుబడి వస్తాయని రైతులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ పెదగల రవి దొనికని యుగంధర్ బొగ్గుల చంద్రం పాల శ్రీనివాస్ ఆకుల సుధాకర్ కొంతం రవి యాకూబ్ రెడ్డి యాలాద్రి ఉప్పలయ్య రమేష్ వివిధ రైతులు పాల్గొన్నారు

## బైరుపాక బ్రదర్స్ ఒకటవ ఆత్మీయ సమ్మేళనం

- గ్రామ అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యం



**మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,ఏప్రిల్.11,తరంగాలు**:ధర్మసాగర్ మండలం ధర్మాపురం గ్రామంలో జై భీమ్ బ్రదర్స్ అసోసియేషన్ ఒకటవ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ఆర్థిక అసమానతలను తొలగించి అందరూ ఆర్థికంగా స్థిరపడాలని వక్తలు కోరారు. భైరపాక బ్రదర్స్ గ్రామంలో ఒక్క నూతన ఉరవడికి శ్రీకారం చుట్టడం జరిగిందని, గ్రామ అభివృద్ధి తమ అసోసియేషన్ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భైరపాక బాలస్వామి,ఉపాధ్యక్షులు శ్రావణ్,యాకూబ్,రమేష్ బాబు,కాకతీయ యూనివర్సిటీ జేఏసీ నాయకులు వినయ్ కుమార్ భైరపాక తదితరులు పాల్గొన్నారు

## జ్యోతిరావు పూలే ఆశయాలు యువతకు మార్గదర్శకం

- చిర్ర యాకాంతం గౌడ్



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఏప్రిల్.11, తరంగాలు**:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో శనివారం మహానీయుడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. విద్య ద్వారా మాత్రమే సమానత్వం సాధ్యమని, అజ్ఞానం, మూఢనమ్మకాల నుంచి బయటపడేందుకు పూలే చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. మహిళా విద్యకు ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు.పూలే ఆశయాలను జీవితంలో ఆచరణలో పెట్టుకుంటేనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థులు మంచి విలువలతో ఎదిగి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా మారాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
- తిరుమలాయపాలెంలో రూ. 1.35 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన





**పాలేరు ఆర్సీ , ఎప్రిల్ 11(తరంగాలు).**
తిరుమలాయపాలెం : ప్రతి పేద కుటుంబం సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి భరోసా కల్పిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శనివారం ఆయన తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ , కల్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని ప్రతి పేద వ్యక్తికి భరోసా, భద్రత కల్పిస్తోందని అన్నారు. గత పదేళ్లుగా అటకెక్కిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పునరుద్ధరించి, మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామని గుర్తుచేశారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు, సన్న వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తూ అన్నదాతకు అండగా నిలుస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు.

## ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి ఏసిపి నరసయ్య

**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 11,(తరంగాలు):** మండలంలోని ప్రతి గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని వర్ధనపేట ఏసిపి నర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ నరసయ్య మాట్లాడుతూ దొంగతనాలు, నేరాలను నియంత్రణకు ప్రజల ప్రోత్సాహంతో మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీస్ స్టేషన్ పరిధిలో గల నేరస్తుల కదలికలను నిత్యం గమనించాలని అన్ని గ్రామాల సర్పంచ్లకు సూచించారు నేరాల నియంత్రణ తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సై రామారావు, సర్పంచులు కుల్ల మోహన్ రావు, కొడాలి సాంబరాజు, సుభాష్ చంద్రబోస్,సంతోష్ కుమార్, గోపు సోమయ్య, మమత చేతన్య,ఏడ్ల వెంకటయ్య, బానోత్ అరుణ, అన్నం స్వప్న రాని బ్రమ్మరెడ్డి,చందా కవిత, గుగులోతు అనూష,పులి సమ్మయ్య, భూక్య వినోద్,కుమార్ కాటమ్ దేవేంద్ర, గోన సంధ్యారాణి రాజేష్,రడపాక హరిబాబు, భూక్య వినోద్ కుమార్, బానోత్ లక్పతి, మమతా సోమయ్య, మైదాసు ప్రభాకర్ చందా రమ, చంద కవిత, వినోద్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభగల ఉపాధ్యాయులు బోధించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

- మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం ప్రారంభించిన
- సర్పంచ్ దాసరి రమేష్



**తరంగాలు, ఏప్రిల్:11, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రతిభగల ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం నిర్బంధ విద్యను ఉచితంగా అత్యంత ప్రతిభగల ఉపాధ్యాయుల చేత అందిస్తుందని ఇట్టి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సానుకూలంగా ఉంటుందని విద్యార్థులకు బలవంత పెట్టే విధానం ఉండదని అన్నారు. అందుకే విద్యార్థుల తల్లిదండ్రులందరూ ఉచిత నిర్బంధ విద్యను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కత్తి కుమారస్వామి, ఏ ఏ బి సి చైర్మన్ బండారి స్వప్న, ఉపాధ్యాయులు నాయుడు, రామ్మోహన్ రావు, జాడి నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి





- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్

**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,ఏప్రిల్.11,తరంగాలు:** రైతులకు ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీని కలెక్టర్ సందర్శించారు, మార్కెట్ కు వచ్చిన మొక్కజొన్నలను వెంట వెంటనే కొనుగోలు చేసి తరలించాలని, రైతుకు సంబంధించి వివరాలను మార్ఫెడ్ సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మార్కెట్లో అంతర్గత సిబ్బందిని హమాలీలను పెంచుకొని కాంటాలను చేసి లోడింగ్ చేయాలని, అవసరం ఉన్న చోట మక్కల కొనుగోళ్ల కేంద్రాలకు ప్రతిపాదనలు వెంటనే పంపాలని సూచించారు. కలెక్టర్ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారని సరిత, శ్రీనివాసరావు,స్థానిక తహసిల్దార్ జి. వివేక్, ఎంపీడీవో జే.క్రాంతి, సీఐ సత్యనారాయణ,ఎస్సై క్రాంతి కిరణ్, మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న, మార్కెట్ కమిటీ సెక్రటరీ అమర లింగేశ్వర్, పి ఏ ఎస్ సి ధనసరి సీఈ ఓ మల్లారెడ్డి,మార్క్ హెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**తరంగాలు, ఏప్రిల్:11, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి:** నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో షీ టీం ఆధ్వర్యంలో సోషల్ మీడియా పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీం ఎస్సై స్వాతి మాట్లాడుతూ నేటి కాలంలో మొబైల్ వినియోగం అధికం అవ్వడంతో యువత తప్పుదారి పట్టి వారి తల్లిదండ్రులకు తీరని మానసిక ఆవేదనను కలిగిస్తూ వారు కూడా బాధితులుగా మారి సమాజంలో చులకన అవుతున్నారు. అందుకే అలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ అందరిని జాగరుకులను చేయాలని ముఖ్యంగా బాలికలకు అవగాహన పెరిగి ఆలోచించి మంచి వైపు మల్లాలని సోషల్ మీడియా మోజుతో ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ మొదలైనటువంటి యాప్ లలో గుర్తుతెలియని వ్యక్తులను నమ్మి వారి చేతులలో మోసపోయి చివరికి బాధితులుగా సమాజం ముందు నిలబడుతున్నారని అలా జరగకుండా జాగ్రత్త పడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ రాజేష్ మాట్లాడుతూ సోషల్ మీడియా వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అందులో ఎంతో సమాచారం ఉంది కానీ చదువు సంధ్యలు మాని కొద్దిమంది నేటి యువత దానిని ఒక తప్పుడు సాధనంగా ఉపయోగిస్తున్నారని అలా వాడే వారి చేతులకు చికితే మన ఆస్తినే కాకుండా సర్వస్వాన్ని కాజేయాలని చూస్తారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉంటూ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇలాంటి సూచనలు ఇస్తూ సేవ చేస్తున్న పోలీసు శాఖ వారికి అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధికై సమీక్ష సమావేశం

- అభివృద్ధి అంచనా ఏర్పాట్లు పరిశీలించిన
- ఎమ్మెల్యే- దొంతి మాధవరెడ్డి
- ఎంపీ - బలరాం నాయక్
- నాణ్యమైన వైద్యం అందించేందుకు మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్- సత్య శారద



**తరంగాలు, ఏప్రిల్:11, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట నియోజకవర్గం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద సమావేశంలో పాల్గొని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆసుపత్రి అభివృద్ధికై సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీకి చైర్మన్గా జిల్లా కలెక్టర్ ఉండగా మొత్తం 28 మంది సభ్యులతో కూడిన అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆసుపత్రి ప్రారంభం నుండి ఇప్పటివరకు ఎంతమందికి వైద్య సేవలు అందించబడినవి, అలాగే ఎంతమందిని ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాల్సి వచ్చిందని అంశాలపై సమగ్రంగా చర్చించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు, సౌకర్యాల విస్తరణ, సిబ్బంది అందుబాటు వంటి అంశాలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషన్, ప్రిన్సిపల్ మురళి పిపిటి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అవసరమైన మెటీరియల్, సిబ్బంది నియామకం తదితర అంశాలను ప్రజా ప్రతినిధులకు తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం మేజర్ ఎక్విప్మెంట్, సర్జికల్ ఎక్విప్మెంట్, బ్లడ్ కాంపోనెంట్ సెపరేటర్, ఎన్ఎంసి కంప్లయన్స్ కు సంబంధించిన మైనర్ ఎక్విప్మెంట్, పెండింగ్ బిల్లులు, సర్జికల్ ఇంప్లాంట్స్ కోసం దాదాపు 3 కోట్ల 8 లక్షల బడ్జెట్ అవసరమని ఆసుపత్రి సూపరింటెండెంట్ వివరించారు దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వానికి నివేదిక సమర్పించి సుమారు 3 కోట్ల నిధులను మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆసుపత్రిలో పోస్టుమార్టం గది నిర్మాణం అవసరమని తెలుపగా దానిని టీఎస్ ఎం ఐ డి సి అధికారులకు అప్పగించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో రోగుల అవసరాల దృష్ట్యా 2 వేల లీటర్ల సామర్థ్యంతో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ అత్యవసరమని తెలుపగా అందుకు అవసరమైన నిధులను అందుబాటులో ఉన్న బడ్జెట్ నుండి మంజూరు చేసే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషన్, ప్రిన్సిపాల్ ప్రవీణ్, వివిధ విభాగాల వైద్యులు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరిచేందుకు సమన్వయంతో పనిచేయాలని ప్రజాప్రతినిధులు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, డి హెచ్ ఎస్ ఓ శ్రీనివాసరావు, బిఎండబ్ల్యూఓ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్యారడైజ్ నుంచి కాయడు లోహర్ లుక్ విడుదల




నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాయడు లోహర్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్టర్‌లో కాయడు రెట్రో లుక్‌లో అలరిస్తుంది. ఇక 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ÷ూఒ÷ఎ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ స్లమ్ ఏరియా నేపథ్యంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచింది.

## తమ్ముడు టైటిల్ కోసం నాగార్జున పెద్దమనసు

సినీ పరిశ్రమలో సినిమా టైటిల్స్ మారడం, ఒకరి దగ్గరున్న టైటిల్ మరొకరు తీసుకోవడం చాలా సాధారణ విషయం. ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ అయిన టైటిల్‌ను అవసరమైతే రిక్వెస్ట్ ద్వారా లేదా పరస్పర అంగీకారంతో మార్పిడి చేసుకోవడం తరచూ జరుగుతూనే ఉంటుంది. అలాంటి అరుదైన, ఆసక్తికర సంఘటనల్లో ఒకటి పవన్ కళ్యాణ్ మరియు నాగార్జున మధ్య జరిగిన 'తమ్ముడు' టైటిల్ వ్యవహారం. 'తొలిప్రేమ' భారీ విజయంతో పవన్ కళ్యాణ్ కెరీర్ ఒక్కసారిగా టాప్ గేర్‌లోకి వెళ్లింది. ఆ వెంటనే దర్శకుడు అరుణ్ ప్రసాద్ తో కలిసి ఆయన చేసిన సినిమా 'తమ్ముడు'. ఈ చిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, పవన్‌ను యూత్ ఐకాన్‌గా మరింత బలపరిచింది. ముఖ్యంగా పాటలు, స్టైల్, యాక్షన్, కామెడీ అన్నీ కలిసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 'తమ్ముడు' అనే టైటిల్ మొదట నాగార్జున వద్దే ఉంది. ఆయన, హరికృష్ణ కలిసి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ఒక సినిమా చేయాలని ప్లాన్ చేశారు. ఆ కథకు 'తమ్ముడు' అనే టైటిల్‌ను నిర్ణయించి ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ కూడా చేయించారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్ సినిమా కోసం నిర్మాత శివ రామకృష్ణ ఆ టైటిల్‌ను నాగార్జునను అభ్యర్థించగా, ఆయన సానుకూలంగా స్పందించి 'తమ్ముడు' టైటిల్‌ను ఇచ్చేశారు. తరువాత నాగార్జున తన సినిమాకు 'సీతారామరాజు' అనే టైటిల్ పెట్టుకున్నారు. ఆ చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించింది. ఇదే సమయంలో పవన్ నటించిన 'తమ్ముడు' కూడా భారీ హిట్ అయింది. ఇది టాలీవుడ్‌లోని సానుకూల వాతావరణాన్ని, కళాకారుల మధ్య ఉన్న పరస్పర గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది.



జాతీయ దిన పత్రిక
తరంగాలు

# నకిలీ మందులను అరికట్టాలి

- ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచం..మందుల నియంత్రణపై అవగాహన
- ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ ప్రతినిధి,ఏప్రిల్ 11,తరంగాలు** : ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం మందుల నియంత్రణ మరియు నియంత్రణ వ్యవస్థ బలోపేతంపై అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తవాడలోని కెమిస్ట్ భవన్ వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ పోచమ్మ మైదానం కూడలి వరకు కొనసాగింది.ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, ఔషధ విక్రేతలు ప్లే కార్డులు చేతబూని "మందులు వద్దు -- జీవితం ముద్దు", "డాక్టర్ సలహాతోనే మందులు వాడండి", "లైసెన్స్ ఉన్న మెడికల్ షాపుల నుంచే మందులు కొనాలి", వంటి నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నాణ్యమైన మందుల వినియోగం కీలకమని పేర్కొన్నారు. అనుమతి లేకుండా మందుల విక్రయం, నకిలీ మందుల తయారీ మరియు పంపిణీపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా వైద్యుల సూచనల మేరకు మాత్రమే మందులు వినియోగించాలని సూచించారు. అలాగే నకిలీ మందులపై ఎలాంటి సమాచారం ఉన్నా ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ 1800 599 6969 కు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమ, జిల్లా ఔషధ నియంత్రణ శాఖ అధికారులు, జిల్లా అధికారులు,వైద్యులు, ఫార్మసిస్టులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఔషధ విక్రేతలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వ్యసన నిర్మూలనకు సమగ్ర చర్యలు అవసరం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్
- ఎంజీఎం ఆసుపత్రిలో నూతన డి-అడిక్షన్ సెంటర్ సందర్శన
- చికిత్స, పునరావాస విధానాలపై అధికారులతో సమగ్ర సమీక్ష
- యువతను సక్రమ మార్గంలోకి తీసుకురావాలన్న సంకల్పం



వరంగల్ ప్రతినిధి , ఏప్రిల్ 11 (తరంగాలు ప్రతినిధి): మత్తు పదార్థాల వ్యసనానికి గురై తమ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటున్న యువతను తిరిగి సక్రమ మార్గంలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 40 పడకల డి-అడిక్షన్ సెంటర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహత్ బాజ్‌పాయి కూడా పాల్గొన్నారు. సెంటర్‌లో అందిస్తున్న వైద్య సేవలు, పునరావాస కార్యక్రమాలు, మానసిక సహాయ విధానాలను కమిషనర్, కలెక్టర్లు సమగ్రంగా పరిశీలించారు. మత్తు పదార్థాలకు బానిసలైన వ్యక్తులను కోర్టు ఆదేశాల మేరకు ఈ కేంద్రానికి తరలించి, వారికి సమగ్ర చికిత్స అందిస్తూ మళ్లీ సాధారణ జీవితంలోకి తీసుకువస్తున్న విధానాన్ని అభినందించారు. చికిత్సతో పాటు కౌన్సిలింగ్, పర్యవేక్షణ సేవలు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బాధితులతో ప్రత్యక్షంగా మాట్లాడిన కమిషనర్ వారి అనుభవాలను తెలుసుకున్నారు. మత్తు వ్యసనం కారణంగా ఎదుర్కొన్న కష్టాలు, చికిత్స అనంతరం వచ్చిన మార్పులను వారు వివరించారు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని కమిషనర్ పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకర జీవనశైలిని అవలంబించాలని సూచించారు. ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ హరిచంద్ర రెడ్డి, కేఎంసి వైద్య కళాశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి సెంటర్‌లో అందిస్తున్న చికిత్స విధానాలు, సిబ్బంది సేవలు, పునరావాస చర్యలపై వివరాలు అందించారు. బాధితులను పూర్తిగా కోలుకునేలా చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.



పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణలో పోలీస్ శాఖతో పాటు వైద్య శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమాజాన్ని మత్తు వ్యసనాల నుండి రక్షించేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే దీర్ఘకాలిక పరిష్కారమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వరంగల్ ఏఎస్పీ శుభం, ఇతర పోలీస్ అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. మత్తు వ్యసన నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పాలని అధికారులు పిలుపునిచ్చారు.

# వరంగల్ పశ్చిమలో అధికారుల పక్షపాత వైఖరి నశించాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావు పద్మ రెడ్డి



**హన్మకొండ ప్రతినిధి, ఏప్రిల్ 11,తరంగాలు** : వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని, హిందూ ధార్మిక కార్యక్రమాల పట్ల అధికారులు చూపుతున్న వివక్షను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రావు పద్మ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సహకార నగర్ బస్తీలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనం సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాలు, తోరణాలను కార్యక్రమం ముగియకముందే అధికారులు తొలగించడం వారి బానిసత్వ వైఖరికి నిదర్శనమని ఆమె మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే, ఆయన అల్లుడి ఫ్లెక్సీలు రోజుల తరబడి ప్రధాన రహదారులపై దర్శనమిస్తున్నా పట్టించుకోని అధికారులు, కేవలం హిందూ ధార్మిక జెండాలనే టార్గెట్ చేయడం వెనుక అంతర్యమేమిటి? హిందువుల పట్ల, హిందూ పండగల పట్ల ఎందుకు ఇంత పక్షపాత వైఖరి చూపిస్తున్నారు అని ప్రశ్నించారు. మున్సిపల్ యంత్రాంగం ప్రజల కోసం పనిచేస్తుందా లేక ఎమ్మెల్యే మెప్పు కోసం పని చేస్తోందా? అని ఆమె ప్రశ్నించారు. అధికారుల తీరు వారి బానిసత్వ మనస్తత్వాన్ని చాటుతోందని విమర్శించారు.

ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందువుల మనోభావాలతో ఆడుకుంటే సహించేది లేదని, అధికారుల అతి ఉత్సాహం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒక వర్గానికి వత్తాసు పలుకుతూ, హిందువుల ఐక్యతను దెబ్బతీయాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, "ఖబడ్దార్!" అంటూ అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం రాజ్యాంగబద్ధంగా, అందరినీ సమానంగా చూడాలని, పక్షపాత ధోరణి వీడకపోతే బీజేపీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రావు పద్మ రెడ్డి స్పష్టం చేశారు.



# పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 11,తరంగాలు : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. పూలే 200వ జయంతి సందర్భంగా ములుగు క్రాస్ రోడ్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే మహిళల అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని గుర్తు చేశారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ సమాజంలో కొత్త మార్గాలను చూపించిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక కులగణనను విజయవంతంగా నిర్వహించిందని ఎంపీ తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ అంశాలను సమగ్రంగా పరిగణలోకి తీసుకుంటూ సర్వే చేపట్టినట్లు చెప్పారు. సేకరించిన డేటాను అసెంబ్లీలో ప్రవేశపెట్టడం ద్వారా "తెలంగాణ మోడల్" దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణలో అమలు చేసిన విధానాన్ని దేశవ్యాప్తంగా కూడా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహత్ బాజ్ పాయి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొని మహాత్మా ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు రవి, వై వి గణేష్, సంధ్యారాణి, డిబిసిడివోలు పుష్పలత, నర్సింహా, జిల్లా అధికారులు, బిసి సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# అమ్మాయిలపై వివక్ష ఆపాలి





• వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 11,తరంగాలు** : అమ్మాయి పుట్టినప్పుడు కుటుంబాల్లో నిరాసక్తత చూపడం సమాజానికి శోచనీయమని, ఆడబిడ్డలపై వివక్షకు పూర్తిగా ముగింపు పలకాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్ లో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, సూపర్వైజర్లకు స్మార్ట్ మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పురుషుడు లేదా మహిళా శిశువు జననం ఎక్స్ మరియు వై క్రోమోజోమ్స్ ఆధారంగా నిర్ణయించబడుతుందని, దీనికి మహిళ ఎట్టి పరిస్థితుల్లోనూ బాధ్యురాలు కాదని స్పష్టం చేశారు. ఆడశిశు హత్యలు, లింగ వివక్ష వంటి అమానుష చర్యలను సమాజం పూర్తిగా విడిచిపెట్టాలని కోరారు. "ఒక మహిళ చదువుకుంటే మొత్తం కుటుంబం చదువుకున్నట్లే" అని పేర్కొంటూ, మహిళ సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని అన్నారు. అలాగే "కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాత" అనే సూక్తిని గుర్తుచేస్తూ మహిళల బహుముఖ పాత్రను వివరించారు. అంగన్‌వాడీ టీచర్ల సేవలను కొనియాడిన ఎమ్మెల్యే, ఇల్లు లేని అంగన్‌వాడీ టీచర్లందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో చేర్చి ఇల్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


అంగన్‌వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు, లైట్లు లేదా ఇతర మౌలిక వసతులు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని, కేంద్రాల అభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు. తల్లిదండ్రులను ప్రేమతో చూసుకోవాలని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టవద్దని సూచిస్తూ, తన మొబైల్ ప్రొఫైల్ ఫోటోలో తన తల్లి ఫోటోనే ఉంచుకున్నానని, అందరూ తల్లిదండ్రులను ప్రేమగా గౌరవించాలని సందేశం ఇచ్చారు. సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో పోలీసులకు లాఠీ ఎంత ముఖ్యమో, ఉపాధ్యాయులకు మరియు అంగన్‌వాడీ టీచర్లకు సమాజాన్ని మంచి దారిలో నడిపించే బాధ్యత అంతే ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు. గృహ సందర్శనల సమయంలో పిల్లలు, మహిళలు, కుటుంబాల పరిస్థితిని జాగ్రత్తగా గమనించాలని, ఏదైనా అనుమానాస్పద లేదా తప్పు పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ప్రభుత్వం అందించిన ఈ స్మార్ట్ ఫోన్లు సేవల ఖచ్చితత్వం, సమయపాలన, రియల్ టైమ్ డేటా నమోదు కోసం ఉపయోగించాలని, అదే సమయంలో సమాజంలో స్క్రీన్ టైమ్ తగ్గించే అవగాహన కూడా అవసరమని అన్నారు.

అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి రాజమణి మాట్లాడుతూ, స్మార్ట్ ఫోన్ల ద్వారా పోషన్ ట్రాకర్ , ఎన్ హెచ్ టి ఎస్ , ఎఫ్ ఆర్ ఎస్, రియల్ టైమ్ డేటా ఎంట్రీ, ఖచ్చితమైన లబ్ధిదారుల నమోదు, సేవల సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. దీని ద్వారా అంగన్‌వాడీ సేవలు మరింత సమర్థవంతంగా, వేగవంతంగా, పారదర్శకంగా మారుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ షిభారాణి- రాజేందర్, ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కమిషనర్ సుధీర్ కుమార్, తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, సీడీపీఓ డెబోరా,డి డబ్ల్యు ఓ రాజమణి,సూపర్వైజర్లు లలిత,చంద్రకళ,స్వరూప రాణి,నీరజ,హేమలత , అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

•బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 11,తరంగాలు** : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసి, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి మహాత్మ జ్యోతిరావు పూలే అని బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. జ్యోతిరావు భాయ్ పూలే జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దేశాయిపేట ప్రాంతంలో జ్యోతిరావు భాయ్ పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, మరియు జిల్లా,స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 11,తరంగాలు** : వర్ధన్నపేట మున్సిపాలిటీ కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్. నాగరాజు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మున్సిపల్ కమీషనర్ సుధీర్ కుమార్, వైస్ చైర్మన్ నేతావత్ శీభారాణి-రాజేందర్ ,వార్డు కౌన్సిలర్లు బెజ్జం పాపరావు నునావత్ కమిలి, మాలోతు దేవేందర్, తీరుపెల్లి వాణి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు





• పేదింటి ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
• కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన వర్ధన్నపేట
•ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట ప్రతినిధి,11 ఏప్రిల్, తరంగాలు** : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని ఎంఎంఆర్ గార్డెన్స్ నందు వర్ధన్నపేట పట్టణ, వర్ధన్నపేట మండలానికి సంబంధించిన 38 మంది లబ్ధిదారులకు 38 లక్షల 4 వేల 408 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 58 మందికి 14 లక్షల 11 వేల రూపాయల విలువైన చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ఆపన్న హస్తం అందిస్తోందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తోందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందని,రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళ ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలు డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. అర్హులైన పేద ప్రజలందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో డబ్బులు వసూలు చేసిన సంఘటనలు జరిగాయని, ప్రస్తుతం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎవరికీ ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని పార్టీ నాయకులను హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలను పూర్తిగా పారదర్శకంగా అందజేస్తామని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ షిభారాణి- రాజేందర్, ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, అయినవోలు దేవాలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,తహసిల్దార్ విజయ్ సాగర్, కమిషనర్ సుధీర్ కుమార్, ఎంపీడీవో వెంకటరమణ,ఆర్ఐ ఆరిఫ్, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు ఎద్దు సత్యనారాయణ, మైస సురేష్, పొశాల వెంకన్న గౌడ్,కౌడగాని రాజేష్ ఖన్నా,ఈగ దామోదర్,బిర్రు రాజు,తూల్ల రవి, సమ్మెట సుధీర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# జననాయగన్' లీక్ వ్యవస్థలో లోపం

నటుడు కమలహాసన్ ఆవేదన

ప్రస్తుతం ఇండస్ట్రీలో 'జననాయగన్' లీక్ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై అగ్రహీరోలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విడుదల కూడా కాకముందే సినిమా లీక్ కావడంతో అటు దర్శకనిర్మాతలు కూడా షాక్ అయ్యారు. వెంటనే పైరసీని ఆన్‌లైన్ నుంచి తొలగించాలని లేకుంటే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. లీక్ అయిన సన్నివేశాలను షేర్ చేయడం కూడా చట్టపరమైన నేరమేనని ఎవరూ షేర్ చేయొద్దంటూ అభిమానులకు విజ్ఞప్తి చేశారు. ఇండస్ట్రీలోని ప్రముఖులు దీనిపై వరుస పోస్ట్‌లు పెడుతున్నారు. సినిమా దురదృష్టవశాత్తూ లీక్ కావడం తననెంతో ఆందోళనకు గురి చేసిందని చిరంజీవి ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో స్టార్ హీరో కమల్‌హాసన్ పోస్ట్ వైరల్‌గా మారింది. సెన్సార్ జాప్యం వల్లే సినిమా లీక్ అయిందని ఆవేదన వ్యక్తంచేశారు. 'జననాయగన్ సినిమా లీక్ అవడం అనుకోకుండా జరిగిన విషయం కాదు. ఇది వ్యవస్థ వైఫల్య ఫలితం. దీని పనులు సకాలంలో జరిగిఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. సెన్సార్‌బోర్డులో జరిగిన విపరీతమైన జాప్యం పైరసీకి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. పైరసీ రాజకీయాలకు అతీతమైనది. అది కళపై, కళాకారుడి పైన చేసే దాడి. వందలాది మంది కళాకారులు, సాంకేతిక నిపుణుల కృషిని ప్రమాదంలో పడేస్తుంది. అలాగే మనం ప్రేమించే సినిమాను నిలబెడుతున్న వాళ్లపై, నిజాయతీగా పన్ను చెల్లిస్తున్న నిర్మాతలు, థియేటర్ యజమానులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. వ్యవస్థ విఫలమైనప్పుడు సినిమాను ఎవరు కాపాడతారు?




# నెట్‌ఫ్లిక్స్‌లోకి ఉస్తాద్ భగత్ సింగ్



పవన్ కల్యాణ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీని ఫిక్స్ చేసుకుంది. ఏప్రిల్ 16 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. గతంలో దీనికి సంబంధించి ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ తాజాగా నెట్‌ఫ్లిక్స్ దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. దేవిశ్రీ ప్రసాద్, తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలో పవన్‌కు జోడీగా రాశీఖన్నా, శ్రీలీల నటించారు. నల్లమలకు సమీపంలో ఓ గూడెం అది. అక్కడికి పాఠాలు బోధించేందుకు చంద్రశేఖర్ రావు (కె.ఎస్.రవికుమార్) అనే మాస్టారు వస్తారు. అక్కడి జనం కోసం తన జీతాన్ని, జీవితాన్ని అంకితం చేస్తాడు. కూలి పనులకు వెళ్లే పిల్లలు మళ్లీ చదువుల కోసం బడి బాట పట్టేలా చేస్తారు. ఆ ఊళ్లోనే పుట్టి పెరిగి అనాథగా ఉన్న చిన్నయ్యని చేరదీసి అతనికి సంరక్షకుడిగా మారి చదువు చెప్పిస్తాడు. ఆ కుర్రాడి భావాలు, అతనిలోని ఆవేశం గ్రహించి భగత్‌సింగ్ అని పేరు పెడతాడు. తన తండ్రిని ఉస్తాద్ అని పిలిచేవారని తన పూర్తి పేరును ఉస్తాద్ భగత్‌సింగ్ అని చెప్పుకొంటాడు ఆ కుర్రాడు. ఆ తర్వాత సేవాగుణం ఉన్న మాస్టారు రాజకీయాల్లోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రి అవుతారు. చిన్నప్పటి ఉస్తాద్ భగత్‌సింగ్ పెద్దయ్యాక ఏసీపీ (పవన్‌కల్యాణ్) అవుతాడు. ముఖ్యమంత్రి అయిన తన గురువుకు ఎప్పుడూ రక్షణగా ఉంటుంటాడు. అయితే అసాంఘిక శక్తులతో సంబంధాలున్న చెదలమర్రి నల్లనాగప్ప (పార్తిబన్) ముఖ్యమంత్రి పీఠంపై కన్నేస్తాడు. చంద్రశేఖర్‌రావుని అంతం చేయాలని పథకం రచిస్తాడు. మరి నల్లనాగప్పని ఏసీపీ ఉస్తాద్ భగత్‌సింగ్ ఎలా ఎదుర్కొన్నాడు? ఉస్తాద్ జీవితంలోకి వచ్చిన లీల (శ్రీలీల), శ్లోక (రాశీఖన్నా) ఎవరు అన్నది చిత్ర కథ.

# [illegible]



బాలీవుడ్ నటి, 'ధురంధర్' ఫేమ్ సారా అర్జున్ శనివారం మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని శ్రీ మహాకాళేశ్వరుడిని దర్శించుకున్నారు. ఉదయం ఉజ్జయిని మహాకాళేశ్వరుడి ఆలయానికి చేరుకున్న ఆమెకి ఆలయ సిబ్బంది ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఇక సారా మహాకాళేశ్వరుడిని దర్శించుకోవడంతో పాటు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన భస్మ హారతి సేవలో పాల్గొంది. ఈ పవిత్ర ఆధ్యాత్మిక యాత్ర ముగించుకున్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తనకు మాటలు రావడం లేదని, స్వామివారి పిలుపు రావడం వల్లే తాను ఇక్కడికి రాగలిగానని తెలిపారు. ప్రపంచంలో దీనిని మించిన గొప్ప అనుభూతి మరొకటి లేదని, ఈ పర్యటన తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మహాకాళేశ్వర ఆలయంలో జరిగే క్రతువుల్లో భస్మ హారతికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ప్రతిరోజూ తెల్లవారుజామున 3:30 నుండి 5:30 గంటల మధ్య బ్రహ్మ ముహూర్తంలో ఈ పూజను నిర్వహిస్తారు. ఆలయ తలుపులు తీసిన వెంటనే స్వామివారికి పాలు, పెరుగు, నెయ్యి, చక్కెర, తేనెతో కూడిన పంచామృత అభిషేకం చేస్తారు. అనంతరం గంధం, ఇతర సుగంధ ద్రవ్యాలతో అలంకరించి, మంత్రోచ్చారణలు, శంఖ నాదాలు, డప్పు వాయిద్యాల మధ్య భస్మ హారతిని కన్నుల పండువగా జరుపుతారు.







# ప్యారడైజ్ నుంచి కాయదు లోహార్ లుక్ విడుదల

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాయదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్టర్‌లో కాయదు రెట్రో లుక్‌లో అలరిస్తుంది. ఇక 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ÷ూఒ÷ఎ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ స్లమ్ ఏరియా నేపథ్యంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచింది.

# తమ్ముడు టైటిల్ కోసం నాగార్జున పెద్దమనసు




సినీ పరిశ్రమలో సినిమా టైటిల్స్ మారడం, ఒకరి దగ్గరున్న టైటిల్ మరొకరు తీసుకోవడం చాలా సాధారణ విషయం. ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ అయిన టైటిల్‌ను అవసరమైతే రిక్వెస్ట్ ద్వారా లేదా పరస్పర అంగీకారంతో మార్పిడి చేసుకోవడం తరచూ జరుగుతూనే ఉంటుంది. అలాంటి అరుదైన, ఆసక్తికర సంఘటనల్లో ఒకటి పవన్ కళ్యాణ్ మరియు నాగార్జున మధ్య జరిగిన 'తమ్ముడు' టైటిల్ వ్యవహారం. 'తొలిప్రేమ' భారీ విజయంతో పవన్ కళ్యాణ్ కెరీర్ ఒక్కసారిగా టాప్ గేర్‌లోకి వెళ్లింది. ఆ వెంటనే దర్శకుడు అరుణ్ ప్రసాద్ తో కలిసి ఆయన చేసిన సినిమా 'తమ్ముడు'. ఈ చిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, పవన్‌ను యూత్ ఐకాన్‌గా మరింత బలపరిచింది. ముఖ్యంగా పాటలు, స్టైల్, యాక్షన్, కామెడీ అన్నీ కలిసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 'తమ్ముడు' అనే టైటిల్ మొదట నాగార్జున వద్దే ఉంది. ఆయన, హరికృష్ణ కలిసి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ఒక సినిమా చేయాలని ప్లాన్ చేశారు. ఆ కథకు 'తమ్ముడు' అనే టైటిల్‌ను నిర్ణయించి ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ కూడా చేయించారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్ సినిమా కోసం నిర్మాత శివ రామకృష్ణ ఆ టైటిల్‌ను నాగార్జునను అభ్యర్థించగా, ఆయన సానుకూలంగా స్పందించి 'తమ్ముడు' టైటిల్‌ను ఇచ్చేశారు. తరువాత నాగార్జున తన సినిమాకు 'సీతారామరాజు' అనే టైటిల్ పెట్టుకున్నారు. ఆ చిత్రం కూడా మంచి విజయాన్ని సాధించింది. ఇదే సమయంలో పవన్ నటించిన 'తమ్ముడు' కూడా భారీ హిట్ అయింది. ఇది టాలీవుడ్‌లోని సానుకూల వాతావరణాన్ని, కళాకారుల మధ్య ఉన్న పరస్పర గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది.